**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 15-11-2018.**

# అంతర్జాతీయ యఫ్1హెచ్2ఒ-2018 బోట్ రేసింగ్ పోటీల ఏర్పాట్లు

ప్రతిష్టాత్మక యఫ్1హెచ్2ఒ బోట్ రేసింగ్ పోటీలను భారతదేశంలో రెండవ సారి అమరావతిలో జరుగుచున్నవి. ఇంతకు మునుపు ముంబై మహానగరంలో 2004 సంవత్సరంలో నిర్వహించినారు.

ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌కు షుమారు 1000 (ఇతర జిల్లాల నుండి 600, విజయవాడ నగరానికి చెందిన 400) మంది పోలీసు బలగాలతో నిరంతరం నిఘా ఏర్పాటు చేయడమైనది.

ఈ ఈవెంట్‌ను నిరంతరం సిసి కెమెరాల పహారాలో 24/7 బద్రతా ఏర్పాట్లు చేయడం జరిగినది. మొత్తం బందోబస్తును 15 లా అండ్ ఆర్డర్ సెక్టార్‌లు అలాగే ట్రాఫిక్ సెక్టారులుగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగినది.

సాధారణ ప్రజల సందర్శనార్థం దుర్గాఘాట్ సమీపంలోని కొత్తగా నిర్మిస్తున్న కనకదుర్గా ఫ్లైఓవర్ క్రింది భాగంలో సుమారు 5,000 మంది వీక్షించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. అదేవిధంగా భవానీ ఘాట్‌లో క్రొత్తగా నిర్మిస్తున్న జెట్టి సమీపాన సుమారు 5,000 మంది వీక్షించేలా ఏర్పాట్లు చేయడం జరిగింది.

పాస్ హోల్డర్స్‌కి బెరం పార్క్ మరియు పున్నమీ ఘాట్‌లలో సుమారు 2,000 మంది వీక్షించేలా ఏర్పాట్లు చేయడం జరిగింది.

ఆన్‌లైన్ ద్వారా రూ.7,000/- చెల్లించి టికెట్‌ను కొన్నవారికి భవానీ ఐలాండ్ నుండి వీక్షించేందుకు భవానీ ఐలాండ్‌లో ఏర్పాటు చేయడమైనది. వారిని భవానీ ఘాట్ ప్రక్కన క్రొత్తగా ఏర్పాటు చేసిన జెట్టి వద్ద నుండి ప్రత్యేకమైన బోట్‌లలో భవానీ ఐలాండ్‌కు తీసుకుని వెళ్ళుటకు ఏర్పాటు చేయడం జరిగింది.

పున్నమీ ఘాట్ పరిసరాలలో ముఖ్యమైన వీ.ఐ.పి పాస్‌లు కలిగి ఉన్న కార్లకు మాత్రమే పార్కింగ్ సదుపాయం కలదు. ఇతర వీ.ఐ.పిలకు భవానీపురం దర్గా వెనుక ఉన్న ఖాళీ ప్రదేశంలోను, వెంకటేశ్వర పౌండ్రి రోడ్డులోని ఖాళీ ప్రదేశంలోను అదే విధంగా సాధారణ పార్కింగ్‌లను భవానీపురం లారీ స్టాండ్‌లోను మరియు స్వాతీ థియేటర్ నుండి శివాలయం సెంటర్ వరకు ఉన్న రోడ్డు మార్జిన్‌లో పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రకాశం బ్యారేజ్ భద్రతా దృష్ట్యా బ్యారేజ్ పై ఎలాంటి సందర్శకులను వీక్షించేందుకు అనుమతించడం లేదు.

యమర్జెన్సి అవసరాల దృష్ట్యా అంబులెన్స్‌లను మరియు ఫైర్ ఇంజెన్‌లను ముఖ్యమైన కూడళ్ళ వద్ద ఏర్పాటు చేయడం జరిగింది.

భద్రతా దృష్ట్యా వివిధ ప్రదేశాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది.

-- xx --